యాసంగి పంటలు కాపాడేందుకు కృషి

నీటిని విడుదల చేస్తున్న విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్

ధర్మారం,మార్చి28: యాసంగిలో సాగు చేస్తున్న పంటలు కాపాడేందుకు కృషి చేస్తానని ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తెలిపారు. సాగు నీరందించాలని రైతుల చేసిన విజ్ఞప్తి మేరకు మల్లాపూర్‌లోని పంటలను విప్ అడ్లూరి గురువారం పరిశీలించారు. నీటి విడుదల గురించి ఇరిగేషన్ అధికారులతో మాట్లాడి ఎల్లంపల్లి ప్రాజెక్ట్ పైపులైన్ ఎయిర్ వాల్వ్‌ను ఓపెన్ చేసి నీటిని విడుదల చేశారు. పంటలతో పాటు గ్రామ శివారులోని చెరువులు, కుంటలు నింపి నీటి ఎద్దడి లేకుండా చూడాలని అధికారులకు ఆయన సూచించారు. అనంతరం రామాలయం నిర్మాణాన్ని పరిశీలించారు. ఎస్సీ కాలనీలో నీటి కొరత తీవ్రంగా ఉందని చెప్పడంతో బోర్‌వెల్ వేయిస్తామని అడ్లూరి హామీ ఇచ్చారు. కాంగ్రెస్ మండలాధ్యక్షుడు గాగిరెడ్డి తిరుపతి రెడ్డి, నాయకులు కొత్త నర్సింహం,రూప్లా నాయక్, కోమటిరెడ్డి దేవేందర్‌రెడ్డి, గం ధం మహిపాల్, గంధం మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

సుల్తానాబాద్ రూరల్, మార్చి 28: మహిళలు, పిల్లల సంరక్షణ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని మహిళా సాధికారత కేంద్రం జెండర్ స్పెషలిస్ట్ స్వప్న అన్నారు. గర్రెపల్లి పీహెచ్‌సీ, జడ్పీ గర్ల్స్ హైస్కూల్‌లో గురువారం మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భేటి బచావో.. భేటి పడావో కార్యక్రమంలో డీఎంహెచ్‌వో ప్రమోద్ కుమార్‌తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పొక్సో చట్టం, హెల్ప్‌లైన్ నంబర్లు, సఖి కేంద్రం సేవలు, పోష్, పీసీపీఎన్‌డీ చట్టాలు, ఇతరుతో ఎలా వ్యవహరించాలి, గుడ్, బ్యాడ్ టచ్ గురించి వివరించారు. ప్రిన్సిపాల్ విజయారావు, వైద్యాధికారులు అనుదీప్, సంతోష్, సప్న ఉన్నారు.

బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా పడాల శ్రీరాములు

ఎన్నికైన బార్ అసోసియేషన్ కార్యవర్గం

సుల్తానాబాద్, మార్చి 28 : సుల్తానాబాద్ బార్ అసోసియేషన్ కార్యవర్గాన్ని గురువారం ఎన్నుకున్నారు. హోరాహోరీగా సాగిన ఎన్నికల్లో అధ్యక్ష పదవికి పడాల శ్రీరాములు, అలూరి శ్రీనివాస్‌రావులు పోటీపడ్డారు. 43 మంది న్యాయవాదులు ఓట హక్కు వినియోగించుకున్నారు. శ్రీరాములుకు (29) ఓట్లు రాగా, శ్రీనివాస్‌రావుకు 14 ఓట్లు వచ్చాయి. అలాగే మిగితా పదవులకు పలువురు పోటీ పడగా ప్రధాన కార్యదర్శిగా జోగుల రమేశ్, ఉపాధ్యక్షులుగా పెగడ శ్యాంసుందర్, సంయుక్త కార్యదర్శిగా సామల రాజేంద్రప్రసాద్, కోశాధికారిగా చీకటి సంతోష్ కుమార్, స్పోర్ట్స్ అండ్ కల్చరల్ కార్యదర్శిగా వడ్లకొండ రవికిరణ్, లైబ్రరీ కార్యదర్శిగా అవుల శివకృష్ణ, మహిళా ప్రతినిధిగా పీ సంధ్యారాణి, సీనియర్ ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా లక్ష్మీరాజం, బాలకిషన్‌ప్రసాద్, పబ్బతి లక్ష్మీకాంత్‌రెడ్డి, అకారపు సరోత్తంరెడ్డి, వొడ్నాల రవీందర్, అవునూరి సత్యనారాయణ, జూనియర్ ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా మల్యాల కరుణాకర్, తాళ్లపిల్లి లక్ష్మణ్, అరెల్లి రాములు, వంగల యుగంధర్‌రెడ్డి, బొబ్బిలి శ్యాం, గుడ్ల వెంకటేశ్‌ను ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారులుగా పడాల అంజయ్య, రుద్రారపు నర్సయ్య పర్యవేక్షణ చేశారు. నూతనంగా ఎన్నికైన కార్యవర్గాన్ని పలువురు అభినందనలు తెలిపారు.

సమ్మర్ క్యాంపును సమర్థవంతంగా నిర్వహించాలి

మాట్లాడుతున్న కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్

- కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్

పెద్దపల్లి, మార్చి28: జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల్లో 3నుంచి 5వ తరగతి విద్యార్థుల కోసం ఏర్పాటు చేస్తున్న సమ్మర్ క్యాంపును సమర్థవంతంగా నిర్వహించాలని కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్ సూచించారు. సమ్మర్ క్యాంపు వలంటీర్లకు కలెక్టరేట్‌లో నిర్వహించిన శిక్షణ కార్యక్రమం గురువారం ముగిసింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. సమ్మర్ క్యాంపు నిర్వహణపై 75 మంది వలంటీర్లకు శిక్షణ అందించామని తెలిపారు. శిక్షణ పొందిన వలంటీర్లకు సమ్మర్ క్యాంపు నిర్వహణపై దిశానిర్దేశం చేశారు. వేసవి సెలవులలో జిల్లాలోని 100 గ్రామాలలో 3 – 5వ తరగతి చదివే విద్యార్థుల కోసం తెలంగాణ ఎడ్యుకేషన్ లీడర్ షిప్ కలెక్టివ్ ఆధ్వర్యంలో భారత్ దేఖో టీమ్ ద్వారా ప్రత్యేక సమ్మర్ క్యాంపులు ఏర్పాటు చేస్తున్నామని, ప్రతి రోజు ఉదయం 9 నుంచి 11గంటల వరకు సమ్మర్ క్యాంప్ ఉంటుందని వెల్లడించారు. కార్యక్రమంలో డీఈవో మాధవి, పాఠశాల అకాడమిక్ అధికారి డాక్టర్ పీఎం షేక్, భారత్ దేఖో టీమ్ సభ్యులు, ఎంఈవోలు, టీచర్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

ద్విచక్రవాహనాన్ని ఢీకొన్న కారు

- వృద్ధురాలి మృతి
- మరొకరి పరిస్థితి విషమం

కాల్వశ్రీరాంపూర్, మార్చి28: మీర్జంపేటలో గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో వృద్ధు రాలు మృతి చెందగా, మరొకరికి తీవ్రగాయాలు కావడంతో పరిస్థితి విషమంగా ఉండడంతో దవాఖానకు తరలించారు. స్థానికులు, గ్రామస్తులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. ఓదెల మండలం గుంపులకు చెందిన తిప్పారపు ఓదెమ్మ (75) తన మనుమడు విఘ్నేష్‌తో కలిసి బైక్‌పై మీర్జంపేటలో తన బంధువుల ఇంట్లో జరుగుతున్న ఓ కార్యక్రమానికి వచ్చారు. తిరుగు ప్రయాణంలో గుంపులకు వెళ్తుండగా కారు అతి వేగంగా వచ్చి ద్విచక్రవాహనాన్ని ఢీకొన్నది. ఈ ఘటనలో ఓదెమ్మ అక్కడిక్కడే మృతి చెందగా, మనుమడు విఘ్నేష్‌కు తీవ్ర గాయాలయ్యాయి. అతని పరిస్థితి విషమంగా ఉండడంతో స్థానికులు కుటుంబ సభ్యులు వైద్యం కోసం కరీంనగర్ దవాఖాన కు తరలించారు. కాల్వశ్రీరాంపూర్ పోలీసులు సంఘటనా స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ఈ సంఘటనలో మీర్జంపేట, గుంపుల గ్రామాల్లో విషాదం నెలకొంది,

భ్రూణ హత్యలను అరికట్టాలి

ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు

జ్యోతినగర్, మార్చి 28: పురుష సంతతి కోసం జరిగే భ్రూణ హత్యలను అరికట్టాలని జిల్లా అదనపు కలెక్టర్ జే అరుణశ్రీ అన్నారు. మహిళా సాధికారిత కేంద్రం భేటీ బచావో– భేటీ పడావో కార్యక్రమంలో భాగంగా ఎన్టీపీసీ ఈడీసీ మిలినీయం హాల్‌లో గురువారం పీసీపీఎన్ డీటీ యాక్ట్‌పై అంగన్‌వాడీ టీచర్లు, ఏఎన్ఎం, ఆశ కార్యకర్తలు, మెడికల్ అధికారులకు నిర్వహించిన వర్కుషాప్‌క్ష అదనపు కలెక్టర్ మాట్లాడారు. భ్రూణ హత్యలతో స్త్రీల సంఖ్య వేగంగా పడిపోతుందనారు. పూర్తి స్థాయిలో అరికట్టేందుకు పక్కా కార్యాచరణ అమలు చేయాలన్నారు. లింగ నిర్ధారణ చేసినా, గర్భస్రావాలు చేయించిన ఇరువర్గాలను శిక్షించే వీలుందన్నారు. చదువుతోనే మహిళా సాధికారత సాధ్యమని, అదే మహిళాకు విలువైన ఆస్తి అని తెలిపారు. మానసిక ఒత్తిడికి లోనైన వారు టోల్ ఫ్రీనెంబర్ 144617 ఫోన్ చేస్తే గైడ్‌లైన్ ఇచ్చి వారిని సేవ్ చేయవచ్చని చెప్పారు. చిల్డ్రన్స్ దీర్ఘ కాలిక సంవరక్షణ, పురావాసం కోసం 1098, వృద్ధులకు సేవల కోసం 1456, దివ్యాంగులకు 11326, స్వీప్ ప్రోగ్రాం కోసం 1950, సైబర్ క్రైమ్ బాధితుల కోసం 1930 నంబర్‌కు ఫోన్‌చేస్తే సమస్య పరిష్కారం అవుతుందన్నారు. అనంతరం ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా సంక్షేమ అధికారి రవూఫ్ ఎన్నికల ప్రతిజ్ఞ చేయించారు. ఇక్కడ డిప్యూటీ డీఎంహెచ్‌వో కృపాబాయి, మహిళా సాధికారత కో ఆర్డినేటర్ దయా అరుణ, డీసీపీవో ఫర్విన్, జిల్లా, సీడీపీవోలు కవిత, స్వరూప రాణి, మెడికల్ ఆఫీసర్లు, అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు ఉన్నారు.

శ్మశాన వాటికలో దహన సంస్కారాలకు ఇబ్బందులు

కోల్‌సిటీ, మార్చి 28: గోదావరిఖని శివారులోని గోదావరి నది తీరాన గల శ్మశాన వాటికలో దహన సంస్కారాలకు గత ప్రభుత్వ హయాంలో రామగుండం కార్పొరేషన్ వారు ఉచితంగా కర్రలు ఇచ్చేవారనీ, ఇప్పుడేమో కర్రలు ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని, సమస్యను పరిష్కరించాలని ఎమ్మెల్యే ఎంఎస్ రాజ్‌ఠాకూర్‌ను బీఆర్ఎస్ నాయకుడు నీరటి శ్రీనివాస్ కోరారు. పుట్టెడు దుఃఖంలో ఉన్న వారు అప్పటికప్పుడు కర్రలు ఎక్కడి నుంచి తెచ్చుకుంటారనీ, కనీసం నగర పాలక సంస్థలోని వైకుంఠ రథాలు కూడా ఇవ్వడం లేదని పేర్కొన్నారు. గతంలో రామగుండం కార్పొరేషన్ వారే దహన సంస్కారాలకు ఉచితంగా కర్రలు ఇచ్చేవారని, అంతిమ సంస్కారాలకు వచ్చేవారికి అన్ని సౌకర్యాలు కల్పించేవారనీ, ఇప్పుడు వసతుల విషయంలో చేతులెత్తేశారని వివరించారు. నిరుపేదలు అప్పటికప్పుడు దహన సంస్కారాలకు రూ.నాలుగైదు వేలు ఎక్కడ తీసుకవస్తారని తెలిపారు. తెలుపు రేషన్ కార్డుదారులకు ఉచితంగా కర్రలతోపాటు డప్పులు కూడా ఇవ్వాలని కోరారు.సమస్యను పరిష్కరించాలని విన్నవించారు.

కార్లకు బ్లాక్ స్టిక్కర్లు, అనుమతి లేని సైరన్లు వినియోగిస్తే చర్యలు

మంథని, మార్చి 28: కార్ల విండో గ్లాస్‌లకు బ్లాక్ స్టిక్కర్లు, అనుమతి లేని సైరన్‌లు వినియోగించిన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని మంథని సీఐ వెంకటేశ్వర్లు హెచ్చరించారు. పోలీస్ శాఖ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సీఐ వెంకటేశ్వర్లు మంథనిలో వాహనాల తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా కార్ల విండోలకు ఉన్న బ్లాక్ స్టిక్కర్లను తొలగించడంతో పాటు జరిమానా విధించారు. ఆనంతరం ఆయన మాట్లాడుతూ.. కారు విండోలకు బ్లాక్ స్టిక్కరింగ్ బ్యాన్ చేయడం జరిగిందని, అలాంటి బ్లాక్ స్టిక్కర్లకు వాహనదారులు తమ కార్లకు వేయవద్దన్నారు. అదే విధంగా అనుమతి లేని సైరన్‌లను సైతం పెట్టుకోవద్దని, అలా వ్యవహరించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ రాణివర్మ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

సంపాదించుకోవచ్చు

★మీ ఇంటి వద్ద ఉండి రోజుకు 2 గం॥ చేతివ్రాత ద్వారా నెలకు 10 వే॥ల నుండి 15 వే॥ల వరకు సంపాదించుకోవచ్చు. పూర్తి వివరములకు కాల్ చేయండి. సెల్: 6304484084.
NTK-311301

CHANGE OF NAME

★Kokkula Manvith, H.No. 1-4-10, Venkampet Road, Sircilla Town & Mandal, Rajanna Sircilla Dist. My Name was changed as Kokkula Vasista Bhargava.
NTK-0000

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194

ఆర్థిక సాయం

ధర్మారం,మార్చి28: నర్సింహులపల్లికి చెందిన నిరుపేద బాలురకు కొత్తూరు గ్రామానికి చెందిన ఎన్ఆర్ఐ (కెనడా) కొలుముల దామోదర్ యాదవ్ ఆర్థిక సాయం అందించారు. గ్రామానికి చెందిన పోలం వసంత–కొమురయ్య దంపతులకు కుమారులు సాకేత్, కార్తీక్ ఉన్నారు. కొమురయ్య ఇటీవల మృతి చెందాడు. ఇంటి పెద్ద మృతితో వసంత ఆర్థిక ఇబ్బందులు పడుతున్నది. విషయం తెలుసుకున్న ఎన్ఆర్ఐ దామోదర్ యాదవ్ తన ఫౌండేషన్ ద్వారా రూ.5వేలు పంపించారు. దామోదర్ యాదవ్ తండ్రి గంగన్న గురువారం వారికి అందజేశారు. కార్యక్రమంలో దామోదర్ ఫౌండేషన్ ఇన్‌చార్జి వేల్పుల నాగరాజు, సభ్యులు జంగ మహేందర్, ఆవుల ఎల్లయ్య మంద మల్లయ్య కొమ్మ లచ్చయ్య కత్తెర్ల లచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

యువతి పెండ్లికి సాయం

రామగిరి, మార్చి 28: మండలంలోని లొంకసేసారం గ్రామంలోని నిరుపేద కుటుంబానికి చెందిన నాంపాని సుస్మిత వివాహం ఈనెల 28న జరగనుంది. తల్లిదండ్రులు గతంలోనే మృతి చెందారు. యువతి పరిస్థితి తెలుసుకున్న మాజీ జడ్పీటీసీ గంట వెంకటరమణారెడ్డి లయన్స్ క్లబ్ ఆఫ్ పెద్దపల్లి వారికి వివరించగా వెంటనే స్పందించిన క్లబ్ అధ్యక్షులు వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షుడు మీసాల సత్యనారాయణ, సభ్యులు ఓంకార్ యువతికి రూ.11,116, ఇతర దాతలు మరో రూ.5వేలు అందజేశారు. కార్యక్రమంలో క్లబ్ సెంటినరీకాలనీ అధ్యక్షుడు ముల్మూరి శ్రీనివాస్, మాజీ ఉపసర్పంచ్ ఓదెలు, మేకల మారుతి, ఓదెలు, సందీప్ పాల్గొన్నారు.

మాల మహానాడు జిల్లా అధ్యక్షుడిగా 'దేవి'

కోల్‌సిటీ, మార్చి 28: మాల మహానాడు పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడిగా గోదావరిఖనికి చెందిన సామాజిక వేత్త డాక్టర్ దేవి లక్ష్మీనర్సయ్యను నియమించారు. ఈ మేరకు మహానాడు జాతీయ అధ్యక్షుడు డాక్టర్ పసుల రామ్మూర్తి, రాష్ట్ర అధ్యక్షుడు జూపాక సుధీర్ గురువారం లక్ష్మీనర్సయ్యకు నియామక పత్రం అందజేశారు. మాలల హక్కుల పరిరక్షణకు పాటు పడాలని సూచించారు. కాగా, తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా జిల్లాలో మాలల ఐక్యత, అభివృద్ధికి కృషి చేస్తానని, తన నియామకానికి సహకరించిన జాతీయ, రాష్ట్ర, జిల్లా నాయకులకు ఆయన తన ప్రకటనలో కృతజ్ఞతలు తెలిపారు.

ప్లాస్టిక్ కవర్లను వినియోగించవద్దు..

తనిఖీ చేస్తున్న మున్సిపల్ కమిషనర్

మంథని, మార్చి 28: ప్లాస్టిక్ కవర్లు, సంచులను ఎవరు వినియోగించవద్దని మున్సిపల్ కమిషనర్ గుట్టల మల్లికార్జునస్వామి సూచించారు. పట్టణంలోని కిరాణం, జనరల్ స్టోర్స్, టిఫిన్ సెంటర్లు, పండ్ల దుకాణాలు, చికెన్ సెంటర్లను గురువారం తనిఖీ చేశారు. ప్లాస్టిక్‌వెస్ట్ మేనేజ్‌మెంట్(అమెండ్మెంట్) రూల్స్–201 6 ద్వారా ప్లాస్టిక్ కవర్లు వినియోగిస్తున్న పలువురు వ్యాపారస్తులకు రూ. 500ల చొప్పున జరిమానా విధించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ ఆదేశాలనుసారం ప్లాస్టిక్ వెస్ట్ మేనేజ్‌మెంట్(అమెండ్మెంట్) రూల్స్–2016 ననుసరించి 120మైక్రాన్‌ల కంటే తక్కువ మందము గల ప్లాస్టిక్ సంచులను, సింగిల్ యూస్ ప్లాస్టిక్ వాడకమును నిషేధించబడిందన్నారు. 120 మైక్రాన్‌ల కంటే తక్కువ మందము ఉన్న ప్లాస్టిక్ కవర్లు, సంచులను వినియోగించే వారికి జరిమానా విధించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, సిబ్బంది ఉన్నారు.

ఎంఈవోకు సన్మానం

ఎంఈవోను సన్మానిస్తున్న జిల్లా అధికారులు

రామగిరి, మార్చి 28: ఉమ్మడి కమాన్‌పూర్ ఎంఈవో సంపత్ రావు ఉద్యోగ విరమణ పొందుతున్న సందర్భంగా ట్రస్మా ఆధ్వర్యంలో గురువారం ఘనంగా వీడ్కోలు పలికారు. జిల్లా అదనపు కలెక్టర్ శ్యాంప్రసాద్ లాల్, డీఈవో డీ మాధవి, జేఎన్‌టీయూహెచ్ శ్రీధర్‌రెడ్డి సంపత్‌రావును సన్మానించారు. ఆయన సేవలను కొనియారు. కార్యక్రమంలో ట్రస్మా జిల్లా అధ్యక్షుడు అబ్బు కేశవరెడ్డి, నాయకులు, కరస్పాండెంట్లు బర్ల శ్రీనివాస్, లక్ష్మణ్‌కుమార్, వెంకటరెడ్డి, పాపిరెడ్డి, రవీందర్ రావు, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

భూసేకరణపై అధికారుల ప్రత్యేక సమావేశం

మంథని, మార్చి 28: జాతీయ రహదారి భూసేకరణపై స్థానిక ఆర్డీవో కార్యాలయంలో అధికారులు గురువారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఆర్డీవో కార్యాలయ ఏవో తూము రవీందర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సమావేశంలో జాతీయ రహదారికి సంబంధించిన పెండింగ్ ఎస్టిమేషన్స్‌కు సంబంధించిన నివేదికలు పంపాలని, పెండింగ్ అర్జీలకు సంబంధించిన నివేదికలు త్వరితగతిన పంపాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌అండ్‌బీ డీఈఈ జాఫర్, ముత్తారం తహసీల్దార్ పి.సుమన్, డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ సర్వే విజయశంకర్, వై. మానస, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

న్యూఢిల్లీలోని ఏఐసీసీ కార్యాలయం ఎదుట నిరసన తెలుపుతున్న మాదిగ శక్తి, మాదిగ జేఏసీ సంఘాల నాయకులు

పెద్దపల్లి టికెట్ మాదిగలకే కేటాయించాలి

- గడ్డం వంశీకృష్ణను పేరు తొలగించి గజ్జెల కాంతం లేదా ఊట్ల వరప్రసాద్‌కు టికెట్ ఇవ్వాలి
- మాదిగ శక్తి, మాదిగ జేఏసీ సంఘాల డిమాండ్
- ఢిల్లీలోని ఏఐసీసీ కార్యాలయం ఎదుట నిరసన

పెద్దపల్లి టౌన్, మార్చి 28: పెద్దపల్లి లోక్ సభ కాంగ్రెస్ టికెట్ మాదిగ సామాజిక వర్గానికే కేటాయించాలని మాదిగ శక్తి, మాదిగ జేఏసీ సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. వెంటనే గడ్డం వంశీ కృష్ణ స్థానంలో మాదిగ సామాజిక వర్గానికి చెందిన గజ్జెల కాంతం లేదా ఊట్ల వరప్రసాద్‌కు కేటాయించాలని గురువారం న్యూఢిల్లీలోని ఏఐసీసీ ఆఫీస్ ఎదుట డప్పు చప్పుళ్లతో నృత్యం చేస్తూ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మాదిగ శక్తి వ్యవస్థాపక అధ్యక్షుడు బొంకూరి సురేందర్, మాదిగ జేఏసీ రాష్ట్ర నాయకుడు మైస ఉపేందర్ మాట్లాడుతూ తెలంగాణలో దాదాపు 80 లక్షలకుపైగా జనాభా కలిగిన మాదిగ సామాజిక వర్గం వ్యక్తులను విస్మరించి కేవలం ఒకే కుటుంబానికి మేలు చేసేలా టికెట్ ఇవ్వడం సరికాదన్నారు. ఇప్పటికే అసెంబ్లీ ఎన్నికల్లో గడ్డం వినోద్‌కుమార్ (బెల్లంపల్లి ఎమ్మెల్యే), గడ్డం వివేక్ వెంకటస్వామి (చెన్నూర్ ఎమ్మెల్యే)కి టికెట్ ఇచ్చారని, మళ్లీ ఇప్పుడు వారి కుటుంబానికి చెందిన గడ్డం వంశీకృష్ణకు పెద్దపల్లి లోక్‌సభ టికెట్ ఎలా కేటాయిస్తారని ప్రశ్నించారు. ఒకే కుటుంబానికి రాజకీయ అవకాశం ఇవ్వడం అంటే మాదిగల ఆత్మగౌరవాన్ని దెబ్బతీయడమేనని మండిపడ్డారు. ఇప్పటికైనా ఏఐసీసీ పెద్దలు ఆలోచించి పెద్దపల్లి టికెట్‌ను గజ్జెల కాంతం, ఊట్ల వరప్రసాద్‌లో ఒకరికి కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. ఇక్కడ మాదిగ కుల సంఘాల నాయకులు అక్కపాక సంపత్‌కుమార్, కాంతయ్య, నరేశ్, దుబ్బయ్య, కల్లెపల్లి రవి, సతీశ్, కిషోర్, సిరిసిల్ల నర్సయ్య, కరుణాకర్, మూల్మురి కమల్, మాజీ జడ్పీటీసీ సభ్యురాలు రాజేశ్వరి, శారద, సుజాత, పవన్‌కళ్యాణ్, సుందర్, మొగిలి ఉన్నారు.

రామగుండం సీపీని కలిసిన ఆర్ఎఫ్‌సీఎల్ సీజీఎం

ఫర్టిలైజర్‌సిటీ, మార్చి 28: రామగుండం పోలీసు కమిషనర్ ఎం శ్రీనివాస్‌లును రామగుండం ఎరువుల కర్మాగారం సీజీఎం సుధీర్ కుమార్‌ఝా గురువారం కమిషనరేట్‌లో సీపీని మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటీవల సీపీ బాధ్యతల స్వీకరణ నేపథ్యంలో కలిసి పుష్పగుచ్ఛం అందజేసి ఆర్ఎఫ్‌సీఎల్‌లో ఉత్పత్తి, రక్షణ చర్యలను వివరించారు. ఆర్ఎఫ్‌సీఎల్‌ను సందర్శనకు ఆహ్వానించారు.

జీపీ కార్యదర్శులకు క్లోరిన్ టెస్ట్ కిట్ల పంపిణీ

ధర్మారం,మార్చి28: ధర్మారం మండలంలోని జీపీ కార్యదర్శులకు గురువారం స్థానిక ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ క్లోరిన్ టెస్ట్ కిట్లను పంపిణీ చేశారు. ప్రభుత్వం నుంచి అట్టి కిట్లు వచ్చాయి. దీంతో ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ వాటి వినియోగంతో పాటు గ్రామాలలో తీవ్ర నీటి ఎద్దడి నెలకొన్న విషయం గురించి ఆయన జీపీ కార్యదర్శులతో ప్రత్యేకంగా మండల పరిషత్ కార్యాలయంలో సమావేశమై వాటిని పంపిణీ చేశారు. ఇక్కడ ఎంపీవో రమేష్ తదితరులు ఉన్నారు.

ఓటింగ్ శాతం పెంపుపై దృష్టిపెట్టాలి

- స్వీప్ ద్వారా అన్ని వర్గాలకు అవగాహన కల్పించాలి
- అదనపు కలెక్టర్ జే అరుణశ్రీ

పెద్దపల్లి, మార్చి 28: ఓటు ప్రాముఖ్యత వివరిస్తూ ఓటింగ్ శాతం పెరిగేలా స్వీప్ కార్యక్రమాలు నిర్వహించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే అరుణశ్రీ అన్నారు. గురువారం కలెక్టరేట్‌లో స్వీప్ కార్యక్రమాలపై అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. జిల్లాలో ఉన్న 3అసెంబ్లీ సెగ్మెంట్ల పరిధిలో మొత్తం 7,15,735 మంది ఓటర్లు ఉన్నారన్నారు. ప్రతీ ఒక్క ఓటరు ఎన్నికలలో తప్పనిసరిగా తమ ఓటు హక్కు వినియోగించుకునేలా విస్తృత ప్రచారం చేయాలన్నారు. అన్ని విద్యా సంస్థల్లో ఎలక్ట్రోరల్ లిటరసీ క్లబ్‌లు ఏర్పాటు చేయాలని, డిగ్రీ, ఇంజినీరింగ్ కళాశాలలో క్యాంపస్ అంబాసిడర్లను నియమించాలని, 18 ఏండ్లు నిండిన వారు ఓటు నమోదు చేసుకొనేలా అవగాహన కల్పించాలన్నారు. మహిళా సంఘాలు ఓటు ప్రాముఖ్యతను వివరిస్తూ ర్యాలీలు నిర్వహించాలని నిర్దేశించారు. సమావేశంలో ఆర్డీవోలు హనుమానాయక్, బీ గంగయ్య, జడ్పీ సీఈవో నరేందర్, డీఆర్డీవో రవీందర్, డీపీవో ఆశాలత, డీఈవో డీమాధవి, స్వీప్ ఆక్టివిటీస్ జిల్లా నోడల్ అధికారి రౌఫ్‌ఖాన్, డీఎంఅండ్‌హెచ్‌వో డాక్టర్ ప్రమోద్ కుమార్, ఇంటర్మీడియట్ జిల్లా అధికారి కల్పన, పరిశ్రమల శాఖ జీఎం మధుసూదనాచారి ఉన్నారు.

టెండర్లకు ఆహ్వానం

పెద్దపల్లి, మార్చి28: మహిళా సాధికారత కేంద్రానికి ఐఈసీ మెటీరియల్ సరఫరా చేసేందుకు సీల్డ్ టెండర్లు ఆహ్వానిస్తున్నామని జిల్లా అదనపు కలెక్టర్ జీవీ శ్యామ్ ప్రసాద్ లాల్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. భేటీ బచావో.. భేటీ పడావో ఐఈసీ మెటీరియల్ టెండర్ సమర్పణ గడువు వచ్చే నెల 6వ తేదీ వరకు ఉందని పేర్కొన్నారు. ఆసక్తిగల వారు టెండర్‌లో పాల్గొనేందుకు రూ. 1000 డీడీ చెల్లించాలని పేర్కొన్నారు. జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయంలో సీల్డ్ టెండర్లు సమర్పించాలని, వివరాలకు కార్యాలయ పనివేళల్లో 7382452944లో సంప్రదించాలని సూచించారు.

విజిలెన్స్ అధికారుల తనిఖీలు

అబ్బాపూర్‌లో వివరాలు సేకరిస్తున్న విజిలెన్స్ అధికారులు

జూలపల్లి, మార్చి 28: అబ్బాపూర్, జూలపల్లి గ్రామాల్లో గురువారం జిల్లా విజిలెన్స్ అధికారులు వ్యక్తిగత మరుగుదొడ్ల వినియోగంపై తనిఖీలు చేపట్టారు. మరుగుదొడ్ల వాడకం, పెండింగ్ బిల్లుల చెల్లింపు తదితర వివరాలు సేకరించారు. ఇక్కడ జిల్లా విజిలెన్స్ అసిస్టెంట్ ఆఫీసర్ కొమురయ్య, ఎస్‌బీఎం రాఘవులు, ఏపీవో సదానందం, టీఏ శ్రీకర్, పంచాయతీ కార్యదర్శులు లచ్చయ్య, రవి, ఫీల్డ్‌అసిస్టెంట్ పాటాకుల నర్సయ్య ఉన్నారు.

పల్లి సాగుపై ప్రదర్శన

పంట ప్రయోజనాలపై అవగాహన కల్పిస్తున్న అధికారులు

కమాన్‌పూర్, మార్చి 28: రామగిరి కృషి విజ్ఞాన కేంద్రం, వ్యవసాయ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో క్షేత్ర దినోత్సవంలో భాగంగా పల్లి పంట సాగుపై సామూహిక ప్రథమ శ్రేణి ప్రదర్శన నిర్వహించారు. మండలంలోని పెంచికల్‌పేటలో గురువారం పల్లి పంట లాభాలపై రైతులకు అవగాహన కల్పించారు. మృత్తిక శాస్త్రవేత్త డాక్టర్ కిరణ్ మాట్లాడుతూ పల్లి పంట యాజమాన్యం, సస్యరక్షణ గురించి రైతులకు వివరించారు. వేరుశనగ పంటవల్ల నేలకు జరిగే లాభాలను వివరించారు. వ్యవసాయ విస్తరణ అధికారి అజ్మీరా సురేశ్ మాట్లాడుతూ పంట మార్పిడి ప్రాముఖ్యత, దాని అవసరాన్ని రైతులకు వివరించారు. కేవీకే కో–ఆర్డినేటర్ డాక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ